ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 22-10.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పారిశ్రామిక వేత్తలను కోరారు.
2. పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.
3. బస్తీ దవాఖానాల ద్వారా ప్రతి రోజు సుమారు 45 వేల మందికి వైద్య సేవలు అందిస్తున్నామని రాష్ట్ర వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.
4. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

దుద్దిళ్ల

దేశంలోనే పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా ఉన్న తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న దిగ్గజ సంస్థ 'ఒరికా' ప్రతినిధులను రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఆ దేశ పర్యటనలో భాగంగా ఈ ఉదయం మెల్‌బోర్న్ లో పారిశ్రామిక పేలుడు పదార్థాల తయారీ , మైనింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, తదితర రంగాల్లో అంతర్జాతీయ అగ్రగామిగా ఉన్న ఆ సంస్థ సీఈఓ , ఎండీ సంజీవ్ గాంధీ, ఇతర ప్రతినిధులతో మంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణలో 'ఒరికా' ప్రస్తుత కార్యకలాపాలు, భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఇన్నోవేషన్ , టెక్నాలజీ హబ్‌లను ఏర్పాటు చేసేందుకు అంతర్జాతీయ దిగ్గజ

సంస్థలు తెలంగాణ వైపు చూస్తున్నాయని , జీసీసీలు, పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రం అత్యంత అనుకూలంగా ఉందని శ్రీధర్ బాబు వివరించారు. ఈ సందర్భంగా ఒరికా సంస్థ సీఈఓ , ఎండీ సంజీవ్ గాంధీ మాట్లాడుతూ.. . తెలంగాణలో కార్యకలాపాల విస్తరణ , వివిధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

**పీఎస్**

**<u>కొనుగోలు కేంద్రం</u>**

రాష్ట్ర ప్రభుత్వం పత్తి, ధాన్యం రైతులకు సంబంధించి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతితో కలిసి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. . వరి, మొక్కజొన్న కేంద్రాలు ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్ లను ఆదేశించిందని అన్నారు.

**సౌండ్ బైట్ : పొన్నం ప్రభాకర్**

**పీటీసీ సిద్దిపేట**

**<u>బస్తీ దవాఖానలు</u>**

రాష్ట్రంలో బస్తీ దవాఖాన్ల ద్వారా ప్రతి రోజు సుమారు 45 వేల మంది కి వైద్య సేవలు అందిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. బస్తీ దవాఖానాలలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని , డయాగ్నస్టిక్స్ హబ్ ల ద్వారా బస్తీ దవాఖాన్లకు వచ్చే పేషెంట్లకు 134 రకాల టెస్టులు చేయిస్తున్నామని మంత్రి వివరించారు. 24 గంటల లోపల టెస్ట్ రిపోర్టులు పేషెంట్లకు అందజేస్తున్నామని , ప్రతి పట్టణం లోనూ బస్తీ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో , గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో రద్దీ తగ్గిందన్నారు.

**పీటీసీ సంగారెడ్డి**

**<u>తడిసిన ధాన్యం</u>**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో  రెండు రోజులుగా  భారీ వర్షాలు కురుస్తున్నాయి.  ఇల్లంతకుంటలో నిన్న అత్యధికంగా 17.5 మిల్లీ మీటర్లు    ,  తంగళ్లపల్లిలో 13.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. జిల్లాలోని ఇల్లంతకుంట  ,  చందుర్తి,  ఎల్లారెడ్డిపేట,  వీర్నపల్లి మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది.    అధికారులు తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

**సౌండ్ బైట్స్ - రైతులు**

**పీటీసీ సిరిసిల్ల**

**జీఎస్టీ**

జీఎస్టీ సంస్కరణల తో మధ్య తరగతి వారికి ఎంతో ప్రయోజనకరమని హైద్రాబాద్  ఎల్బీనగర్ కి చెందిన బైక్ అమ్మకదారులు గణేష్ అన్నారు.  ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

**బైట్ - గణేష్**

**పీటీసీ హైదరాబాద్**

**ఖజానా**

రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు ఖజానా శాఖ నుండి వేతనాలు తీసుకుంటున్న జిల్లాలో పనిచేసే ప్రతి ఉద్యోగి పోర్టల్ లోని హెచ్.ఆర్. మాడ్యూల్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులు జి. భానుమతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఉద్యోగి తమ ఆధార్ కార్డు, పాన్ కార్డు, చరవాణి నెంబర్ నవీకరించుకోవాలని, అన్ని వివరాలు నమోదు చేసుకున్న తర్వాతనే అక్టోబర్ నెలకు సంబంధించిన వేతన బిల్లులు ప్రాసెస్ చేసుకోవాలని తెలిపారు.

**పీటీసీ ఆసిఫాబాద్**

**జీఎస్టీ**

కేంద్ర ప్రభుత్వం  సెల్ ఫోన్ లపై జిఎస్టి తగ్గించడం మూలంగా  , తమకు అమ్మకాలు భారీగా పెరిగాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన మొబైల్ షాప్ యజమాని గాజుల శ్రీకాంత్ చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

**బైట్ - శ్రీకాంత్**

**పీటీసీ, సిరిసిల్ల**

**<u>కొమురం</u>**

ఈరోజు ఆదివాసీ యోధుడు కొమురం భీమ్ జయంతి. ఆదివాసుల హక్కుల కోసం, ప్రత్యేకంగా స్వయం పాలన కోసం పోరాడిన వీరుడు ఆయన. నిజాం పాలనకు వ్యతిరేకంగా 'జల్, జంగల్, జమీన్' నినాదంతో ఆయన పోరాటం చేశారు. కొమరం భీమ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది.

**డెస్క్**

<u>కొమురంభీం - జూపల్లి</u>

జల్ జంగల్ జమీన్ నినాదంతో అడవిబిడ్డల హక్కుల కోసం పోరాడి అమరుడైన కుమ్రం భీం జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయక మైనదని రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కొమురం భీం జయంతి సందర్భంగా.. ఆదివాసీలపై అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి, అడవి బిడ్డల ఆత్మస్థైర్యాన్ని కుమ్రం భీం శిఖర స్థాయికి చేర్చారని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొమురం భీం తన ప్రజల కోసం , తాను నమ్మిన సిద్ధాంతాల కోసం, బానిసత్వపు సంకెళ్లు తెంచడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు.

**పీటీసీ మంచిర్యాల**

<u>కొమురం భీం - కలెక్టర్</u>

గిరిజన వీరుల పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శమని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కొమురం భీం పుట్టిన గ్రామం ఆసిఫాబాద్ మండలంలోని రౌటసంకపెల్లిలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి , భీమ్ అనుచరుడు ఎడ్లకొండు జయంతి నిర్వహించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి అధ్యక్షతన గిరిజన ఉత్సవాల పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గిరిజన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం

ప్రత్యేక పూజలు నిర్వహించి కొమరం భీమ్ , ఎడ్లకొండ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.

**పీటీసీ, ఆసిఫాబాద్**

**బండి సంజయ్**

రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలను ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కోసం డిమాండ్ చేస్తే బ్లాక్‌మెయిల్ చేస్తున్నారంటూ రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు చేసారు. హైదరాబాద్ శంకర్ మఠంలో స్వామి ఆశీస్సులు తీసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 10 వేల కోట్ల రూపాయల బకాయిలు ఆపేశారని ఆరోపించారు. బకాయిలు తక్షణమే విడుదల చేయకపోతే మంత్రులను రోడ్లపై తిరగనీయబోమని, విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

**బైట్ - బండి సంజయ్**

**పీటీసీ హైదరాబాద్**

**వాతావరణం**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మన రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ లో వచ్చే మూడు రోజులు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం తెలియజేసింది. పిడుగులతో పాటు.. భారీ గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

**పీఎస్**

**రైజింగ్**

రాష్ట్ర భవిష్యత్ రూపకల్పన కోసం 'తెలంగాణ రైజింగ్-2047 ' సర్వేలో పౌరులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని ప్రభుత్వం కోరింది. గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25న ముగియనుంది. www.telangana.gov.in/telanganarising అనే వెబ్‌సైట్ ద్వారా ప్రతి ఒక్కరూ తమ సలహాలు, సూచనలు అందించాల్సిందిగా ఒక అధికార ప్రకటనలో కోరింది.

**పీఎస్**